

అమీన్‌పూర్ : కాంగ్రెస్ నేత భాస్కర్‌రెడ్డిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

# కేసీఆరే సీఎం.. బీఆర్ఎస్‌కే మద్దతు

- కారెక్కుతున్న కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు
- బీఆర్ఎస్‌లో చేరిన అమీన్‌పూర్ నాయకులు
- ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ప్రభుత్వం
- రాష్ట్రంలోని ప్రతి ఇంటి అశీస్సులు కేసీఆర్‌కే
- బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్/ గుమ్మడిదల, అక్టోబర్ 29 : తెలంగాణలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి హాట్రిక్ సీఎంగా కేసీఆర్ చరిత్ర సృష్టిస్తారని పటాన్‌చెరు బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం అమీన్‌పూర్‌లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ల భాస్కర్‌రెడ్డితోపాటు 100మంది కార్యకర్తలు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి, తెలంగాణను ఆదర్శంగా నిలిపారన్నారు. సీఎం కేసీఆర్‌కు తెలంగాణలో ప్రతి ఇంటి అశీస్సులు ఉన్నాయని, ప్రజలు బీఆర్ఎస్‌కు అండగా ఉంటారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నర్సింహగౌడ్, కౌన్సిలర్లు కృష్ణ, కల్పనాఉపేందర్‌రెడ్డి, కవితాశ్రీనివాస్‌రెడ్డి, బీజీలి రాజు పాల్గొన్నారు.

**సీఎం కేసీఆర్ పథకాలే తమను ఆకర్షించాయి**

**- కాంగ్రెసు సీనియర్ నాయకుడు భాస్కర్‌రెడ్డి**

తెలంగాణలో సీఎం కేసీఆర్, పటాన్‌చెరులో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితుడయ్యాను. సీఎం కేసీఆర్ ఉండగా తెలంగాణలో మరో పార్టీకి అవకాశం లేదు. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. కండ్ల ముందు అభివృద్ధి కనిపిస్తుండడంతో బీఆర్ఎస్‌లో చేరానన్నారు. బీఆర్ఎస్ విజయానికి పని చేసి మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అశీస్సులతో ముందుకు సాగుతానని భాస్కర్‌రెడ్డి అన్నారు.

**సెంచరీ మనదే.. సర్కారు మనదే..**

**- దోమడుగులో భారీగా బీఆర్ఎస్‌లో చేరికలు**

గుమ్మడిదల మండలం దోమడుగు, బొంతపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ముందుగా బీఆర్ఎస్ శ్రేణులు దోమడుగు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీనివాస్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, రమేశ్, బాబూరావు, హరీశ్, ప్రశాంత్, శివకుమార్, కిషన్ సింగ్‌తోపాటు దాదాపు 200 మంది కాంగ్రెస్, బీజేపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ వంద సీట్లు సాధించి సర్కారు ఏర్పాటు చేస్తుందన్నారు. 60 ఏండ్లలో సాధించని అభివృద్ధిని కేవలం పదేండ్ల కాలంలో చేసి చూపించిన ఘనత సీఎం కేసీఆర్ అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజయం ఖాయమన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణావిజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ కుమార్‌గౌడ్, సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, పొన్నబోయిన వేణు, సర్పంచ్ రాజశేఖర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహ్మద్ హుస్సేన్, గ్రామశాఖ అధ్యక్షుడు మురళీ, నాయకులు కిశోర్, శ్రీనివాస్‌గౌడ్, మద్ది శేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాంప్రసాద్, రాంరెడ్డి, సంజీవరెడ్డి, ఇజాజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



గుమ్మడిదల : దోమడుగులో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు



దోమడుగులో బీఆర్ఎస్ నాయకుల భారీ ర్యాలీ

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి ■ సంగారెడ్డి అభ్యర్థి చింతా ప్రభాకర్

కంది, అక్టోబర్ 29 : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్, సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించి, మూడోసారి అధికారంలోకి వస్తున్నదన్నారు. కంది మండలం చిమ్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరినవారిని చింతా ప్రభాకర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. సంగారెడ్డి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించి తనను ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్‌లో చేరినవారిలో మధుసూదన్‌రెడ్డి, మురళీ, అంజయ్యగౌడ్, విశ్వనాథ్, భిక్షపతి, మల్లేశ్, రజాక్, సురేశ్, శేఖర్, మల్లేశ్‌యాదవ్, రాజుయాదవ్, రాకేశ్ యాదవ్, నవీన్, గోపాల్, సంతు, మోహన్, రాము, కిషన్, శంకర్, రూప్లానాయక్, రాజ్ కుమార్, సత్యం, చంద్రయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొండల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి, సీనియర్ నేత రాంరెడ్డి పాల్గొన్నారు.



చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన చిమ్నాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నేతలు

# మాణిక్‌రావుకు తిరుగులేదు

- డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ ■ బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు

న్యాల్‌కల్, అక్టోబర్ 29 : సీఎం కేసీఆర్ పనితీరు, చేస్తున్న అభివృద్ధి అకర్షితులైన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, నేతలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా చైర్మన్, బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి ఈదులపల్లి శివకుమార్ అన్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, గ్రామాధ్యక్షుడు ఎంఆర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్యర్యంలో హద్నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్‌కు చెందిన సలవోద్దీన్, సీహెచ్ నర్సింహులు, యాదుల్, గొల్ల కృష్ణ, మతంశెట్టి సతీశ్, శంకర్, అశుమ్, రవి, ధన్‌రాజ్, మతంశెట్టి దీపక్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో అందరికీ గుర్తింపు ఉంటుందన్నారు. స్థానిక నాయకులతో కలిసి, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ మహ్మద్ తన్వీర్, ఉపసర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు షబ్బీర్‌ఖాన్, ఎంపీటీసీ సలీం, నేతలు మహేశ్, ఇమ్రాన్, వార్డు సభ్యులు ఆశప్ప, సంగారెడ్డి పాల్గొన్నారు.



డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

# వంద సీట్లు మనవే

- బీఆర్ఎస్ శ్రేణులు సైనికుల్లా పని చేయాలి
  ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు
- మంత్రిని కలిసిన గుమ్మడిదల మండల నాయకులు
- ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా విజయం మనదే



గుమ్మడిదల టోల్‌గేట్ వద్ద మంత్రి హరీశ్‌రావుతో నాయకులు

గుమ్మడిదల, అక్టోబర్ 29 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ వంద సీట్లు సాధించి సీఎం కేసీఆర్‌కు కానుక ఇవ్వాలని నాయకులు, కార్యకర్తలకు ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం గుమ్మడిదల మండలం టోల్‌గేట్ మీదుగా నర్సాపూర్‌కు వెళ్తున్న మంత్రి హరీశ్‌రావును బీఆర్ఎస్ నాయకులు మార్గమధ్యలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని సన్మానించారు. ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సైనికుడిగా కష్టపడి పటాన్‌చెరు అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ మాయమాటలకు మోసపోకుండా ప్రజల్లో చైతన్యం తేవాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో జడ్పీటీసీ కుమార్‌గౌడ్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, సద్ధి విజయభాస్కర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, మహ్మద్‌హుస్సేన్ ఉన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్‌ను నమ్మొద్దు

- పని చేసే ప్రభుత్వానికే పట్టంకట్టాలి
- పదేళ్లలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు
- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్




బీఆర్ఎస్‌లో చేరిన రాయికోడ్ మండల కాంగ్రెస్ నాయకులు

వట్‌పల్లి, అక్టోబర్ 29 : తెలంగాణ ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే పట్టం కట్టాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కోరారు. అదివారం పోతులబోగుడలోని ఎమ్మెల్యే నివాసంలో రాయికోడ్ మండలంలోని శంషోద్దీన్‌పూర్, మామిడిపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదేండ్లలో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులను నమ్మొద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో అందోలు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఫరూఖ్‌హుస్సేన్, రాష్ట్ర నాయకుడు జైపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బస్వారాజ్ పాటిల్, నాయకులు పాల్గొన్నారు.

# సిర్గాపూర్‌లో చేరికలు

- గులాబీ కండువా కప్పుకున్న కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు



ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో కాంగ్రెస్, బీజేపీ నాయకులు

సిర్గాపూర్, అక్టోబర్ 29 : మండలకేంద్రం సిర్గాపూర్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన నేతలు, కార్యకర్తలు ఆదివారం నారాయణఖేడ్‌లో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. శ్రీనివాస్, నరేశ్, నవీన్, వినోద్, విఠల్, సాయిలు, సాయినాథ్, కుమ్మరి విఠల్‌తో పాటువారి కుటుంబసభ్యులు బీఆర్ఎస్ నాయకులు యాదవరావు, సంజీవరావు ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సంజీవ్‌పాటిల్, స్థానిక నేత అంజాగౌడ్ పాల్గొన్నారు.